## సమగ్రశిక్ష ఉద్యోగులు, సిఆర్పీలకు టైం స్కేల్ ఇవ్వాలి

- డిటెన్షన్ విధానాన్ని రద్దు చేయాలి
- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి

3




# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )

గురువారం 26 డిసెంబర్ 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ


# క్రిస్టియన్ మైనార్టీల అభివృద్ధికి కృషి

### రాష్ట్ర మంత్రి తుమ్మల

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్ క్రిస్టియన్ మైనార్టీల సర్వతో ముఖాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. బుధవారం క్రిస్మస్ పండుగ సందర్భంగా చర్చి కాంపౌండ్‌లోని సిఎస్ఐ చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు పాల్గొని ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా చర్చి ఫాదర్, బిషప్ లు మంత్రికి ఆశీర్వచనాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, ప్రేమ, కరుణ, సహనం, శాంతి, త్యాగం, సేవాభావం వంటి గొప్ప గుణాలను ఆచరించాలని లోక రక్షకుడు యేసు ప్రభువు అందించిన మహోన్నతమైన సందేశం అందరికీ ఆదర్శమని, ఆ ప్రభువు చల్లని చూపు ప్రజల మీద ఉండాలని, అందరూ బాగుండాలని, ప్రభువు ఆశీస్సులతో ప్రజలకు మరింత సేవలు అందించేలా శక్తినివ్వాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి క్రిస్టియన్ మైనారిటీ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, కార్పొరేటర్లు, క్రిస్టియన్ మైనారిటీలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.







## ఉప రాష్ట్రపతి జగదీప్ ధనఖడ్‌కు ఎంపీ వద్దిరాజు ఘన స్వాగతం





**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఉప రాష్ట్రపతి జగదీప్ ధనఖడ్ దంపతులకు ఘన స్వాగతం పలికారు.తెలంగాణలో రెండు రోజుల పర్యటనకు గాను ఉప రాష్ట్రపతి జగదీప్ ధనఖడ్ తన సతీమణి సుధేష్ ధనఖడ్ తో కలిసి బుధవారం మధ్యాహ్నం ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర రాజ్యసభలో తన సహచర సభ్యులు కే.ఆర్.సురేష్ రెడ్డి,దీవకొండ దామోదర్ రావులతో కలిసి విమానాశ్రయంలో పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో సత్కరించి ఉప రాష్ట్రపతి ధనఖడ్ కు ఘన స్వాగతం పలికారు.

## అభిమాని కోరిక తీర్చిన మంత్రి పొంగులేటి



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకోవడమే కాదు... అభిమానుల కోరికలనూ తీర్చడంలో పొంగులేటికి సాటి ఎవరూ లేరని మరోమారు నిరూపించుకున్నారు. ఖమ్మం నగరంలోని శ్రీరామ్ నగర్ కు చెందిన ఉల్లి సాయి భార్గవ్ అనే యువకుడు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వీరాభిమాని. ఈ నెల 22న మధిర లో జరిగిన తన వివాహా నికి, 25న ఖమ్మంలోని మిగతా 2లో..

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న డిప్యూటీ సీఎం

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

మధిర మండలం బయ్యారం గ్రామంలో ఆర్ సి ఎం చర్చిలో క్రిస్మస్ పండగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఆర్థిక మరియు విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక పూజలో పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసినారు అనంతరం చర్చి ఫాదర్ ప్రేమ్ సాగర్ గారు శాలువాతో సన్మానించినారు ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ మిగతా 2లో..



# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న డిప్యూటీ సీఎం



(మొదటిపేజీ తరువాయి..)

నాయక్ గారు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూవాళ్ళ దుర్గాప్రసాద్ మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు హస్తకళ చైర్మన్ నాయుడు సత్యనారాయ . యూత్ సత్యనారాయణ. వడ్డే నారాయణ. మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మిర్యాల వెంకటరమణ గుప్తా. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు. మధిర మాజీ మార్కెట్ చైర్మన్ రంగా హనుమంతరావు మధిర మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తూమాటి నవీన్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు పులిబండ్ల చిట్టిబాబు అద్దంకి రవికుమార్ పాటిబండ్ల సత్యంబాబు కోనాదని కుమార్ పారుపల్లి విజయ్ కుమార్ భరత్ వెంకట్ రెడ్డి. కోట డేవిడ్ రంగా శ్రీనివాసరావు తన్నీరు రామకృష్ణ మధిర మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పోచేపల్లి సురేష్ తలుపుల వెంకటేశ్వర్లు ఆదిమూలం శ్రీనివాస్. రాజేందర్. చక్రి. తదితరులు పాల్గొన్నారు.

# అభిమాని కోరిక తీర్చిన మంత్రి పొంగులేటి



(మొదటిపేజీ తరువాయి..)

కందగట్ల ఫంక్షన్ హాల్లో జరిగే వివాహ రిసెప్షన్ వేడుకకు మంత్రికి ఆహ్వానం అందించాడు. ఈ క్రమంలో ఖమ్మం జిల్లా వేంసూరు మండలంలో జరిగే ఓ వివాహ వేడుకకు హాజరయ్యేందుకు హైదరాబాద్ నుంచి వేంసూర్ కు రాత్రి 11.30గంటలకు రావాల్సి ఉండగా.... క్యాంప్ కార్యాలయ సిబ్బంది ద్వారా సాయి భార్గవ్ కోరికను తెలుసుకున్న మంత్రి పొంగులేటి వివాహ వేడుకకు హాజరయ్యేందుకు హైదరాబాద్ లో తన షెడ్యూల్ ని రెండు గంటల ముందుగానే ముగించుకుని ఖమ్మంలో జరిగిన సాయి భార్గవ్ రిసెప్షన్ లో పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలను కానుకగా అందించారు. మంత్రి పొంగులేటి తన వివాహానికి హాజరు కావడం పట్ల సాయి తో పాటు వారి కుటుంబ సభ్యులు, బంధువులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# నల్ల చట్టాలను దొడ్డిదారిన అమలు చేసేందుకు మోడీ ప్రభుత్వ కుట్ర

**వైరా టీయూసీ, ప్రతినిధి**

రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర చట్టం చేయకుండా కేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులు దోచుకునేందుకు వీలుగా కేంద్ర నూతన వ్యవసాయ మార్కెటింగ్ విధానాన్ని తీసుకువచ్చిందని ఇది దేశ వ్యవసాయానికి వాస్తవ సాగుదారులకు ప్రజలకు ఎంతో హానికరమని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. మంగళవారం సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కే యం) పిలుపు మేరకు తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వైరా రింగ్ రోడ్డు సెంటర్లో కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్లే కార్డులు ప్రదర్శిస్తూ ఆందోళన చేపట్టి నూతన వ్యవసాయ మార్కెట్ విధాన పత్రాలను దగ్ధం చేసి పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, పట్టణ కార్యదర్శి చింత నిప్పు చలపతిరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక 3 నల్ల చట్టాలను అమలు చేయమని కనీస మద్దతు ధర చట్టం చేస్తామని హామీ ఇచ్చి ఆచరణలో దొడ్డిదారిన అవే నల్ల చట్టాల అమలుకు పూనుకుంటున్నారని అందుకు ప్రత్యక్ష నిదర్శన మే నూతన వ్యవసాయ మార్కెటింగ్ విధానమని, కార్పొరేట్ శక్తులకు పెట్టుబడుదారులకు వ్యాపారులకు మార్కెట్ వ్యవస్థను అప్పగించడమే వారి ఉద్దేశమని తద్వారా ప్రస్తుత ప్రభుత్వ మార్కెట్ వ్యవస్థను నీరుగార్చి రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటలను అప్పనంగా దోచుకోవడానికి వీలు కల్పించడమేనని





ఆందోళన వ్యక్తం చేశారు. చావు తప్పి కళ్ళు లొట్టబోయిన రీతిన ప్రజలు తీర్పునిచ్చిన బిజెపి మోడీ ప్రభుత్వం తమ విధానాలను మార్చుకోకపోగా మరింత పదును పెట్టి దేశ వ్యవసాయాన్ని, రైతులను సంక్షోభంలో కి నెట్టే విధానాల రూపకల్పనకు ప్రయత్నిస్తున్న దని కనీస మద్దతు ధర చట్టానికి హామీ ఇచ్చి నేటికీ అమలుకు పూనుకోకపోవడం సిగ్గుచేటని ఈ తరుణంలో గత చారిత్రాత్మక రైతాంగ ఉద్యమ బాటలో ఢిల్లీ సరిహద్దుల్లో ఉద్యమం ప్రారంభమై ందని అట్టి రైతాంగ ఉద్యమంపై నిర్బంధాన్ని ప్రయోగిస్తూ రైతు ఉద్యమకారులను అరెస్టు చేసి అక్రమ కేసులు పెట్టి జైల్లోకి పంపారని ఎస్కేయం జాతీయ నాయకుడు జగ్జత్ సింగ్ దలైవాల 29 రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తూ చావు బ్రతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న కనీసం రైతు సంఘాలతో చర్చలు జరపాలనే స్పృహ కేంద్ర ప్రభుత్వానికి లేకపోవడం ఆవేదన కలిగిస్తుందని ఇప్పటికైనా రైతు వ్యతిరేక విధానాలకి స్వస్తి పలికి రైతుల పంటలకు కనీస మద్దతు ధర చట్టాన్ని చేసి ఉత్పత్తి ఖర్చులను తగ్గించి దేశాన్ని కాపాడాలని లేకపోతే రైతాంగ ఉద్యమం క్షేత్రస్థాయిలో బలోపేతం చేసి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పక తప్పదని హెచ్చరించారు. వెంటనే నూతన వ్యవసాయ మార్కెటింగ్ విధానాన్ని ఉపసంహరించుకోవా లని, పంజాబీ సరిహద్దుల్లో రైతుల పోరాటంపై అనిచివేతను ఆపాలని, గ్రేటర్ నోయిడా జైల్లో ఉన్న రైతు నాయకులను విడుదల చేయాలని, రైతు సంఘాలతో తక్షణమే చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు , జిల్లా కమిటీ సభ్యులు బాణాల శ్రీనివాసరావు, సిఐటియు జిల్లా నాయకులు తోట నాగేశ్వరరావు మాజీ ఎంపిపి బొంతు సమత, మాజీ సర్పంచ్ పారుపల్లి కృష్ణారావు, రైతు సంఘం నాయకులు కురుగుంట్ల శ్రీనివాసరావు , పైడిపల్లి సాంబశివరావు,యనమద్ది రామకృష్ణ, మాడపాటి మల్లిఖార్జున్, మల్లెంపాటి ప్రసాద్, వడ్లమూడి మధు, రుద్రాక్షల నరిసింహ చారి,నూకల వెంకటేశ్వరరావు వ్యవసాయ కార్మిక సంఘం పట్టణ కార్యదర్శి గుమ్మా నరిసింహారావు, మహేష్ ,తేజవత్ సీతారాములు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న దయాకర్ రెడ్డి





**పాలేరు, కెరటం న్యూస్ ప్రతినిధి**

పాలేరు నియోజకవర్గంలో బుధవారం జరిగిన క్రిస్మస్ వేడుకల్లో తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఖమ్మం రూరల్ మండలంలో నాలుగో తరగతి ఉద్యోగుల కాలనీ, ఎదులాపురం, గుదిమళ్ళ, కొండాపురం గ్రామాల్లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో, తిరుమలాయపాలెం మండలం ఏలువారి గూడెంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. చర్చి ఫాస్టర్ లు దయాకర్ రెడ్డిని ఆశీర్వదించారు. అనంతరం ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్ రోడ్డులో వావ్ ఎలక్ట్రికల్ స్కూటీ షోరూంను ప్రారంభించారు. అదేవిధంగా తిరుమలాయపాలెం మండలం బచ్చోడులో రామసహాయం అరవింద్ రెడ్డి తల్లి సంవత్సరీక కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శ్మశానవాటిక స్థలాన్ని ఆక్రమణ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి: సీపీఎం



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**

ఖమ్మం బైపాస్ రోడ్ టేకులపల్లి బ్రిడ్జి వద్ద శ్మశానవాటిక స్థలాన్ని ఒక రౌడీ షీటర్ ఆక్రమించి స్థానికులను బెదిరిస్తు న్నారు అని, వెంటనే అతనుపై చట్టపరం గా చర్యలు తీసుకోవాలి అని సీపీఎం పార్టీ ఖమ్మం డివిజన్ సెక్రటరీ వై విక్రమ్, ఖానాపూరం హవేలీ కార్యదర్శి దొంగల తిరుపతిరావు డిమాండ్ చేశారు. బుధవా రం శ్మశానవాటిక స్థలాన్ని CPM పార్టీ ఖానాపూరం హవేలీ కమిటీ ఆధ్వర్యంలో పరిశీలన చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత 50 సంవత్సరాలుగా ఇక్కడ శ్మశానవాటిక వుండటం ఫలితంగా ఈ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఈ స్థలం వుంది అని ఇప్పుడు ఎవరో కొద్దిమంది వచ్చి దొంగ కాగితాలు చూపించి ఈ స్థలాన్ని ఆక్రమించాలని అని చూస్తే ఈ ప్రాంతం ప్రజలు ఊరుకోబోరని హెచ్చరించారు. ఇప్పుటికే ఇక్కడ ప్రజలు పలుసార్లు అధికారులకు వినతిపత్రాలు ఇచ్చినా అధికారులు దృష్టి పెట్టలేదు అని విమర్శించారు. ఇప్పుడు కొద్దిమంది గుండాలు, రౌడీ షీటర్ వచ్చి బెదిరిస్తే తమ పార్టీ ఆధ్వర్యంలో తగిన బుద్ధి చెబుతామని వారు హెచ్చరించారు. పోలిసులు చట్టప్రకారం వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. వెంటనే కార్పొరేషన్ అధికారులు దృష్టి సారించి శ్మశానవాటిక స్థలం చుట్టూ తగిన రక్షణ చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పిన్నింటి రమ్య, ఎం ఏ జబ్బార్, ఎస్ నవీన్ రెడ్డి, ఎస్ కె మీరా, హవేలీ కమిటీ నాయకులు పోతురాజు వెంకటి, గాలి వెంకటాద్రి, కత్తుల అమరావతి, ధనియాకుల నాగేశ్వరావు, పెద్ది నాగయ్య, పి నాగమణి, కుర్రి వెంకటస్వామి, వంగూరి రామ, గాలి అంజయ్య, జట్ల ఆనందరావు, దంతాల నరసింహారావు, తిప్పర్తి నరసింహారావు, డివిజన్ నాయకులు భూక్య శ్రీనివాసరావు, బత్తిని ఉపేందర్, ఎస్కే నాగుల్ మీరా, బోడపట్ల సుదర్శన్, వజినేపల్లి శ్రీనివాసరావు, డివైఎఫ్ఐ నాయకులు చింతల రమేష్, నాయకులు వేదగిరి మురహరి, నల్లమల సత్యనారాయణ, బోడిపూడి వీరభద్రం, శివకృష్ణ, ఎస్కే హిమాం, ఏఎం రెడ్డి , వాసు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్రశిక్ష ఉద్యోగులు, సిఆర్టీలకు టైం స్కేల్ ఇవ్వాలి

- **డిటెన్షన్ విధానాన్ని రద్దు చేయాలి**
- **ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి**





**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్ ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రంలో టైమ్ స్కేల్ ఇవ్వాలని, రెగ్యులరైజ్ చేసి ఉద్యోగభద్రత కల్పించాలని సమ్మె చేస్తున్న నేపథ్యంలో కేజీబీవీ, యుఆర్ఎస్, సమగ్రశిక్ష సిబ్బంది మరియు గిరిజన సంక్షేమ పాఠశాలల్లో పనిచేస్తున్న సి.ఆర్.టి.ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని, సమ్మె చేస్తున్న వారితో చర్చలు జరిపి పోరాటాన్ని విరమింపజేయాలని ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు నర్సిరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



శాసనసభ ఎన్నికల సందర్భంగా నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ లో కేజీబీవీ, కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఇచ్చిన హామీని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత లేక, అరకొర జీతాలతో జీవితం గడపడం ఇబ్బందిగా ఉన్న నేపథ్యంలో సమస్యలను అనేక పర్యాయాలు నివేదించిన అనంతరం వారు తీవ్రమైన పోరాటానికి పూనుకున్నందున వారి సమస్యలను సానుకూలంగా పరిష్కరించి విద్యార్థులకు నష్టం జరగకుండా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చావ దుర్గాభవాని మాతృమూర్తి రాజ్యలక్ష్మి అంత్యక్రియల్లో పాల్గొనటానికి ఖమ్మం విచ్చేసిన సందర్భంగా సిఆర్టీలు, కేజీబీవీ, సమగ్ర శిక్ష ఉద్యోగులు ఎమ్మెల్సీ నర్సిరెడ్డిని కలిసి తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిందిగా కోరిన మేరకు తప్పనిసరిగా ప్రయత్నం చేస్తానని, ఇటీవలి శాసనమండలి సమావేశాల్లో మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లానని వారికి తెలియజేశారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం సెంట్రల్ స్కూల్స్ లో ప్రవేశపెట్టిన డిటెన్షన్ విధానం, దానికి మూలమైన జాతీయ విద్యా విధానం 2020 ని రద్దు చేయాలని ఆయన కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దీనివల్ల వెనకబడిన బడుగు బలహీన వర్గాల పిల్లలు విద్యకు దూరమవుతారని, రాష్ట్ర ప్రభుత్వం వీటిని అమలు చేయకూడదని ఆయన డిమాండ్ చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉప సంఘం ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపి డిఎ, పి.ఆర్ సి, పెండింగ్ బిల్లుల చెల్లింపు తదితర సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్సీ వెంట టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షేక్ రంజాన్, పారుపల్లి నాగేశ్వరరావు, నాయకులు జీవి నాగమల్లేశ్వరరావు, షమీ, బాణాత్ రామదాసు, ధర్మసోత్ నాగేశ్వరరావు తదితరులున్నారు.

# నూతన వధూవరులు ఆశీర్వదించిన ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు



**వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి**

తాటిపల్లి వారి నిశ్చయ తాంబూలా కార్యక్రమానికి హాజరై యమన సందీప్ లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన గౌరవ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ వారితో పాటు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరు సీతారాములు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, సూరంపల్లి రామారావు, రాంపూడి రోశయ్య, బోళ్ళ గంగారావు, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్, గుడిపుడి సురేష్, రామ్ లాల్, తేజావత్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఎయిర్టెల్ ఫైబర్ సేవలను ప్రారంభించిన ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు



**వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి**

వైరా మున్సిపాలిటీ పరిధిలోని నూతన వ్యాపార సముదాయాన్ని ప్రారంభించిన యాజమాన్యం ఈ రోజు ఎయిర్టెల్ ఫైబర్ నెట్వర్క్ ను ప్రారంభోత్సవంకు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన వెలిగించి కేక్ కట్ చేసి ప్రారంభించిన గౌరవ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ గార్లు ఈ కార్యక్రమంలో వారితో పాటు మున్సిపాలిటీ చైర్మన్ సూతకని జైపాల్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, కట్ల రంగారావు, టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి చెరుకూరి చలపతి, సురంపల్లి రామరావు, రంపూడి రోశయ్య, బోళ్ళ గంగారావు, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్, పాలేటీ నరసింహారావు, పోదిల హరినాథ్, చెరుకూరి కిరణ్, టీడీపీ మండల అధ్యక్షులు కిలారి సురేందర్, పణితి శ్రీను, పల్లపు కొండలు, దర్నా రాజశేఖర్, కర్నాటి హనుమంతరావు, వీరంశెట్టి సీతారాములు, కొల్లి రమేష్, ఏదునూరి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# ఏసుక్రీస్తు బోధనలు సకల మానవాళికి మార్గదర్శకం

- **డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఏసుక్రీస్తు చేసిన బోధనలే ప్రపంచంలోని సకల మానవాళికి మార్గదర్శకమని రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. క్రిస్టమస్ పర్వదినం సందర్భంగా క్రైస్తవ సోదరులకు కొత్వాల శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం పాల్వంచ మండల పరిధిలోని అంబేద్కర్ నగర్ ఫాస్టర్ జాన్ విల్సన్ మెర్సీ సువార్త చర్చిలో క్రైస్తవులను కలుసుకొని శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా చర్చి ఫాస్టర్ దయాకర్ ఆధ్వర్యంలో కొత్వాల ను శాలువాతో సన్మానించి, కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో శనగ నాగయ్య, వాడపల్లి సంజీవరావు, ప్రభాకర్, సుష్మ పాల్గొన్నారు. ఆర్ సీ ఎం చర్చి ఆధ్వర్యంలో పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీనివాస కాలనీలో గల చర్చిలో ఫాదర్ విజయరావు, సిస్టర్ మరియంలి ల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాల ను శాలువాతో సత్కరించి, కేక్ కట్ చేయించారు. సీఎస్ఐ చర్చి ఆధ్వర్యంలో కేటీపీఎస్ కాలనీలోని సీఎస్ఐ చర్చిలో ఫాదర్ సేనం రాజు ఆధ్వర్యంలో జరిగిన ప్రార్థనల్లో కొత్వాల ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ఎన్ని కష్టాలు ఎదురైనా శాంతి మార్గంలోనే పయనించాలని క్రీస్తు బోధించారన్నారు. ప్రేమ, కరుణ, దయ వంటి విషయాలను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో అలవర్చుకోవాలన్నారు. ఏసు ప్రభువు దీవెనలు ప్రతి ఒక్కరికి లభించాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, పైడిపల్లి మహేష్, కందుకూరి రాము, దారా చిరంజీవి, మహ్మద్ అబ్దుల్, అజిత్, తదితరులు పాల్గొన్నారు.





## ఓలా స్కూటర్ షో రూమ్‌ను ప్రారంభించిన డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

పాల్వంచలో ఓలా ఎలక్ట్రిక్ స్కూటర్ ను రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ప్రారంభించారు. బుధవారం పాత పాల్వంచలో నూతనంగా ఏర్పాటు చేసిన షో రూమ్ ను ప్రారంభించిన అనంతరం కొత్వాల మాట్లాడుతూ కస్టమర్లకు సరసమైన ధరలకు, నాణ్యమైన సేవలతో స్కూటర్లు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, షాప్ నిర్వాహకులు మద్రి షణ్ముఖ సాయి, మద్రి సాయి శివ, వెలదాండి శ్రీకాంత్, చింటు, నవీన్, సతీష్, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, పైడిపల్లి మహేష్, మహ్మద్ అబ్దుల్, అజితలి, తదితరులు పాల్గొన్నారు.

## నిర్విరామంగా భాగం ఫౌండేషన్ సేవలు



**బోనకల్, కెరటం న్యూస్ ప్రతినిధి**

భాగం సేవ ఫౌండేషన్ నిర్వాహకులు, ఎన్ఆర్ఐ భాగం రాకేష్ తమ సేవా ఫౌండేషన్ ద్వారా నిర్విరామ సేవలందిస్తున్నారు. మధిర మండలం ఆత్కూరు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న చర్చి నిర్వాహకులకు బుధవారం ఆమ్ప్లిఫైర్ తో పాటు సంబంధిత పరికరాలను వితరణగా అందజేశారు. క్రిస్టమస్ పర్వదినాన చర్చి నిర్వాహకులకు సహకరించడం తమ సేవా ఫౌండేషన్ కి ఒక శుభ పరిణామం మన్నారు. దైవ కార్యక్రమాలతో పాటు చదువులో రాణిస్తున్న పేద విద్యార్థులకు, మరి కొందరి పేదలకు నిత్యవసరాల పంపిణీ చేస్తున్న ఘనత భాగం సేవ ఫౌండేషన్ కే దక్కుతుందని మండల వ్యాప్తంగా పలువురు అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. చర్చికి ఆమ్ప్లిఫైర్ వితరణ అందజేసిన భాగం రాకేష్ కు చర్చి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలియజేశారు. కరోనా విపత్కర పరిస్థితిల్లోనూ వెనకడుగు వేయకుండా మానవతా దృక్పథం చాటుకున్న ఈ ఫౌండేషన్ నిర్వాహకులు విద్యా, వైద్య ,సామాజిక స్పృహతో తమ సేవలను నిరంతరం కొనసాగిస్తామన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా అనాథ, వృద్ధాశ్రమాలలో సేవలు కొనసాగిస్తున్నామని, మరికొందరు ఈ స్ఫూర్తితో ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అరిగెల యేసు, మరియమ్మ, జగన్, స్వాతి, పవన్, అపర్ణ బసవయ్య, పాపమ్మ, అరుణ, ప్రభాకర్, సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ జోసెఫ్ కో కేథడ్రల్ చర్చిలో...
# అంబరాన్ని అంటిన క్రిస్మస్ సంబరాలు







**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**

ఏసుప్రభు జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రపంచమంతట క్రిస్మస్ వేడుకలు అంబరాన్ని అంటాయి. ఈ సందర్భంగా స్థానిక ఖమ్మం గుట్టల బజార్ సెయింట్ జోసెఫ్ అతి పురాతనమైన క్యాథలిక్ చర్చి నందు క్రిస్మస్ సంబరాలు అంబురాన్ని అంటాయి . వేలాది మంది భక్తులు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా అర్ధరాత్రి ప్రార్థనలలో పాల్గొన్నారు. విచారణ గురువులు శ్రీ తలపనేని అంతోని తన ప్రసంగంలో బాల యేసుని యొక్క దీవెనలు,



వరాలు, ఆశీర్వాదాలు ప్రపంచం అంతటా కుమ్మరించబడాలని మన దేశాన్ని రాష్ట్రాన్ని పరిపాలి స్తున్నటువంటి నాయకులందరూ దేవుడు తోడుగా ఉండాలని అదే విధంగా ఏసుప్రభు చూపించిన ప్రేమ క్షమా మార్గంలో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గురు శ్రీ రాయప్ప, కమిటీ సభ్యులు, సంఘ పెద్దలు, సిస్టర్స్ బ్రదర్స్ మరియు సంఘస్తులు అందరూ పాల్గొన్నారు.

# క్రిస్మస్ సందర్భంగా వలస కూలీలకు వస్త్రాలు పంపిణీ



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం రఘునాథపాలెం మండలం మంచుకొండ క్రీస్తు కృప ప్రార్థన మందిరము ఆధ్వర్యంలో కోటపాడు గ్రామంలో క్రీస్తు కృప ప్రార్థన మందిర వ్యవస్థాపకులు ఖమ్మం జిల్లా మహాసేన పాస్టర్స్ ఫెలోషిప్ జిల్లా అధ్యక్షులు మంద సంజీవరావు చేతుల మీదుగా మహారాష్ట్ర నుంచి వచ్చిన వలస కూలీలకు క్రీస్తు పుట్టిన జన్మదిన సందర్భంగా నిరుపేదలైన వారిని గుర్తించి వృద్ధులకు , యవనస్తులకు , యవనస్తురాలకు వస్త్రాలు సుమారు 100 మందికి పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా క్రీస్తు కృప ప్రార్థన మందిరం వ్యవస్థాపకరాలు నిరీక్షణ అమ్మ మాట్లాడుతూ



నశించిపోయే ఆత్మలను వెతికి రక్షించుట కొరకు మనిషి కుమారుడు ఈ లోకానికి వచ్చి మనందరి నిమిత్తము ప్రాణం పెట్టి తిరిగి లేచి మరలా వస్తానని చెప్పిన యేసయ్యను ఆయన జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి బాతులు సుధాకర్, మాజీ సర్పంచి చల్ల పుల్లయ్య, బలంతు లాలయ, రామారావు, అన్న పోగు నరేష్, మంద అరవింద్, రేణుక, కరుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాజపేయ్ శత జయంతి వేడుకలు



**చింతకాని, కెరటం న్యూస్ ప్రతినిధి**

చింతకాని మండల భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని భారతరత్న శ్రీ అటల్ బిహారీ వాజ్పేయి గారి జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో చింతకాని మెయిన్ సెంటర్లో వాజ్పేయి గారి చిత్రపటానికి పూలమాలలువేసి, కేక్ కట్ చేయడం జరిగింది. మండల అధ్యక్షులు కొండా గోపి మాట్లాడుతూఅటల్ బిహారీ వాజ్‌పేయి భారతీయ జనతా పార్టీ తరపున ప్రధాన మంత్రి పదవిని పొందిన నాయకుడు. ఈయన బ్రహ్మచారి. ఇతను మొదటిసారిగా రెండవ లోక్‌సభకు ఎన్నికయ్యారు. మధ్యలో 3వ, 9వ లోక్‌సభలకు తప్పించి 14వ లోక్‌సభ ముగిసేవరకు పార్లమెంటుకు ప్రాతినిధ్యం వహించారు. ఆయన రెండుసార్లు రాజ్యసభకు కూడా ఎన్నికయ్యారు. 1968 నుండి 1973 వరకు జనసంఘ్ పార్టీకి అధ్యక్షుడిగా పనిచేసి, 1980 నుండి 1986 వరకు భారతీయ జనతా పార్టీకి వ్యవస్థాపక అధ్యక్షుడిగా పనిచేశారు. 1996లో తొలిసారిగా ప్రధానమంత్రి పదవి యోగం లభించినా అది 13 రోజులకే పరిమితమైంది. 1998లో రెండో పర్యాయం ప్రధానమంత్రి పదవి పొంది 13 మాసాలు పాలించారు. 1999లో 13వ లోక్‌సభ ఎన్నికల అనంతరం మరోసారి ప్రధానమంత్రి పదవి చేపట్టి 2004 వరకు పదవిలో ఉన్నారు. అలుపెరుగని ఈ రాజకీయ నాయకుడికి 1994లో ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు లభించింది. మొదటి కాంగ్రేసేతర ప్రభుత్వమైన మొరార్జీ దేశాయ్ మంత్రివర్గంలో విదేశీ వ్యవహారాల శాఖను నిర్వహించారు. అనారోగ్య కారణాల వల్ల క్రియాశీల రాజకీయాలనుండి తప్పుకున్నారు. ఆయన దేశానికి చేసిన విశేష సేవలకు గాను భారత ప్రభుత్వం మార్చి 12, 2015లో భారతరత్న పురస్కారాన్ని ప్రకటించింది.%ళి% ఆయన పుట్టినరోజు అయిన డిసెంబర్ 25ను సుపరిపాలనా దినంగా భారత ప్రభుత్వం ప్రకటించింది. వాజ్పేయి గారు అజాతశత్రువు తన వ్యక్తిత్వంతో పార్టీలకతీతంగా దేశ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచినటువంటి వ్యక్తి, తన చివరి శ్వాస వరకు భారతదేశ అభివృద్ధికై కృషి చేశారని,వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కోరిపల్లి శీను, అనగాని రామారావు ఇమ్మడి సత్యనారాయణ, షేక్ సిద్దు మీయ, తళోజు నాగ చారి చింతల తాతారావు, యువమోర్చ ప్రధాన కార్యదర్శి సత్తెనపల్లి గోపి, చింతల కృష్ణ, పగడాల విగ్నేష్, గోపాల్ రావు తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# క్రిస్టమస్ వేడుకల్లో ఆర్సియం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్

**కరుణగిరిలో ఆనందోత్సవాలతో సంబరాలు**





**ఖమ్మం రూరల్, కెరటం న్యూస్ ప్రతినిధి**

లోక రక్షకుడైన ఏసుప్రభు జననం అందరికీ వెలుగునిచ్చిందని ఆర్.సి.యం ఖమ్మం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ తెలిపారు. బుధవారం కరుణగిరి చర్చిలో అంగరంగ వైభవంగా జరిగిన క్రిస్టమస్ వేడుకలలో డాక్టర్ సగిలి ప్రకాష్ ముఖ్య అతిథిగా పాల్గొని ఉపదేశించారు. కరుణగిరి డైరెక్టర్ ఫాదర్ మ్యాథ్యూ వరప్రసాద్ రాజు పర్యవేక్షణలో జరిగిన ఈ వేడుకల్లో క్రీస్తు గీతాలు, నృత్యాలతో వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా డాక్టర్ సగిలి ప్రకాష్ మాట్లాడుతూ మానవుని పరిశుద్ధునిగా చేయడానికి దివి నుంచి భూమికి ఏసుప్రభు ఉద్భవించారని తెలిపారు. మేరీ మాత గర్భస్థలం ద్వారా జన్మించిన క్రీస్తు ప్రభువు లోకానికి సందేశాన్ని అందించారన్నారు. బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో హాజరైనారు. ఈ కార్యక్రమంలో కరుణగిరి డైరెక్టర్ ఫాదర్ మాథ్యూ వరప్రసాద్, ఫాదర్ హైజాక్, ఫాదర్ విజయ్ కుమార్,మత గురువులు ,మత కన్యలు,విశ్వాసులు , విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరుణగిరి చర్చిని రంగు రంగుల విద్యుత్ దీపాలతో, క్రిస్మస్ ట్రీ ని, స్టార్ లతో దేదిప్యమానంగా అలంకరించారు.



## మాల మహానాడు ఆధ్వర్యంలో

# మనుస్మృతి దహనం





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**

బుధవారం ఉదయం 11 గంటలకు ఖమ్మం అంబేద్కర్ విగ్రహం సెంటర్లో మాల మహానాడు ఆధ్వర్యంలో మనుస్మృతి దహనం కార్యక్రమం జిల్లా అధ్యక్షుడు కొట్టే సుధాకర్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. మాల మహానాడు సీనియర్ నాయకుడు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ గుంతేటి వీరభద్రం మనుస్మతి కార్యక్రమాన్ని ఉద్దేశించి గుంటేటి వీరభద్రం మాట్లాడుతూ భారత సమాజంలో మనువాద రాజ్యాంగం అమలు పరిచిన బ్రాహ్మణిజం అంటరాని కులాలను ఏర్పాటు చేసి గుడికి బడికి ఊరికి నీటికి దూరంగా ఉంచినటువంటి వ్యవస్థ బ్రాహ్మణిజం కావున డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు బహుజన హక్కుల కోసం సామాజిక సమానత్వం కోసం పోరాటం చేసిన క్రమంలో మనువాద రాజ్యాంగ విధానాలని ధ్వంసం చేయాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మనస్మతిని తగలబెట్టినారు అని అన్నారు . నాటి సమాజంలో మనువాదం మనిషిని మనిషిగా చూడని వ్యవస్థను మార్చి నూతన సమాజ నిర్మాణానికి కృషిలో భాగంగా పోరాడినటువంటి వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఈ సందర్భంగా గుర్తు చేశారు అనంతరం భారత రాజ్యాంగానికి అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకొని రాజ్యాంగాన్ని రాసే క్రమంలో అంటరాని కులాలకు సామాజిక సమానత్వం సామాజిక న్యాయం కల్పించి సరోహక్కులను పొందుపరిచిన వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆయన స్ఫూర్తితో నేటికీ డిసెంబర్ 25న మనస్మృతి దహనం చేసే కార్యక్రమం క్రమం తప్పకుండా చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రిటైర్ డిప్యూటీ ఆర్డీవో గులగట్టు ఎల్లయ్య ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి కనకరాజు వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి శ్రీనివాస్ నగర అధ్యక్షుడు తురక నాగేశ్వరరావు వర్కింగ్ ప్రెసిడెంట్ పేరం మల్లయ్య ఉపాధ్యక్షులు గాదరి బాబు ఎర్ర బాలగంగాధర్ తలారి రాధాకృష్ణ అమర్లపూడి పేతురు ఫిరంగి రామస్వామి ప్రముఖ గాయకులు పాగి వెంకన్న దార సంజీవరావు పాటు తదితరులు పాల్గొన్నారు.